జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 12, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## శంషాబాద్ లో భారీ వర్షం

- ఎర్రగుంట తండలో ఇండ్లలోకి చేరిన వరద నీరు
- తండాలో మోకాళ్ళలోతు నీటిలో ప్రజలు ఇక్కట్లు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వివరాలు 6లో..






## మహేశ్వరం మోడల్ స్కూల్లో
# నిధుల గోల్‌మాల్

వివరాలు 4లో..

- స్కావెంజర్ల జీతాల్లో "స్కాం
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" నిధుల మళ్లింపు
- నిరక్షరాస్యులైన స్కావెంజర్లకు పూర్తి జీతం ఇవ్వకుండా అన్యాయం
- అమాయకులను మోసం చేసి వారి నెల నెల జీతాల్లో కోత



మహేశ్వరం, సెప్టెంబర్ 11,(ప్రజా జ్యోతి) మహేశ్వరం మోడల్ స్కూల్లో నిధుల గోల్ మాల్ జరిగింది .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరంలో 27.8.2024 రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు వాటి యొక్క విధులు సంబంధించిన నిధుల గురించి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఉత్తర్వులకు సంబంధించిన లెటర్ నంబర్ 2375777/పి (డి ఎం ఎఫ్ )/2024. ఇట్టి ఉత్తర్వుల ప్రకారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,స్థానిక గ్రామ పంచాయతీలోని మహిళా సంఘ అధ్యక్షురాలు ప్రతి తరగతి నుండి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు.

### కమిటీ యొక్క విధులు

పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన నిర్వహణ ,విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు పుస్తకాలు మధ్యాహ్నం భోజనం వంటివి సమకూర్చడం,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం,పాఠశా లలో విద్యార్థుల నమోదును పెంచడానికి చర్యలు తీసుకోవడంపాఠశాల అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం,పాఠశాల అభివృద్ధికి సంబంధించిన నిధుల నిర్వహణ పర్యవేక్షణ,పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి వచ్చే నిధులు

## పల్లెల అభివృద్ధి
# బిజెపితోనే సాధ్యం

- చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- సీసీ రోడ్డు అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన ఎంపీ



వివరాలు 7లో..

## సంక్షేమ పథకాలతో ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలి
- ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



వివరాలు 5లో..

# క్యాబ్ స్కూల్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

## - ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** ట్రాన్స్పోర్ట్ రంగానికి సంబంధించిన స్కూల్ మరియు క్యాబ్ డ్రైవర్లు జనరల్ బాడీ సమావేశం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పొట్లూరి నాగేశ్వర్ రావు భవన్ (ఎఐటియుసి) కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏ ఐ టి యూ సి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యూసుఫ్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ 1920లో ఏ ఐ టి యూ సి నీ స్థాపించడం జరిగినది. నాటి నుండి నేటి వం-కు కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఏ ఐ టి యూ సి అని తెలిపారు అందులో భాగంగా నేడు నగరంలోని క్యాబ్, డ్రైవర్లు స్కూల్ కాలేజీల పిల్లల రవాణా కి బండ్లు పెట్టి నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి హక్కుల సాధనకై వారికి సౌకర్యాల కల్పనకై నిరంతరం అండగా ఏ ఐ టి యూ సి ఉంటుందని తెలిపారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లందరికీ మిగిలిన అసంఘటిత కార్మికులతో కలిపి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని,అట్టి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్,వైద్య సదుపాయాలు, డ్రైవర్ల పిల్లల చదువులకు ఫీజులు,ఇండ్లు లేని వారికి ఇండ్ల సౌకర్యం,60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు ఉండాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం 36000 రూపాయలుగా జి.ఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ప్రవీణ్,అధ్యక్షునిగా శ్రీరామ్ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా మేకల శ్రీనివాస్,కార్యదర్శిగా మురళి,సహాయ కార్యదర్శి గా పెంటా రెడ్డి,కోశాధికారిగా గోవర్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, లతో పాటు కమిటీ సభ్యులుగా 7గురితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లిఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్,మండల అధ్యక్షులు హరినాథ్ రావు,నాయకులు దుర్గయ్య,డప్పు రామస్వామి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రన్న కాలనీ చర్చి గల్లీ రోడ్డు సమస్యపై సీపీఐ నిరసన మున్సిపల్ అధికారుల పై ఆరోపణలు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఇంద్రన్న కాలనీ చర్చి గల్లీలో గత 15రోజులుగా రోడ్డును తొవ్వడంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ విషయం పై సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో చర్చి గల్లీలో రోడ్డు కు 25 లక్షలు కేటాయిస్తే రోడ్డు సగం వేసి వదిలేశారు. అప్పుడు మున్సిపల్ అధికారులను అడిగితే కాంట్రాక్టర్లు వదిలి వెళ్ళారు అని సమాధానము చెప్పారు అని అన్నారు. ఇప్పుడు అదే రోడ్డు కు 10లక్షలు కేటాయించారు అని కానీ మిగిలిన సగం రోడ్డు వేయకుండా ప్యాచ్ వర్క్ చేస్తున్నారు అంటే మున్సిపల్ అధికారులు చేతివాటం అర్థం అవుతుంది అని స్థానిక ప్రజలు అంటున్నారు అని అన్నారు. అలాగే గతంలో ఇంద్రన్న కాలనీలో దుర్గమ్మ టెంపుల్, పుట్ట దగ్గర డ్రైనేజ్ లైన్ వేయకుండా రోడ్డు వేసి, డ్రైనేజ్,రోడ్డు వేసినట్లు బిల్ పెట్టారు అని స్థానికులు ఆరోపిస్తున్నారు అని అన్నారు. కనుక పెండింగ్లో వున్న రోడ్డును వెంటనే పూర్తి చేయాలనీ



లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పోనాకంటి దాస్తగిరి, కె. మల్లయ్య, రాము, యాదమ్మ, నర్సింహా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గురువులు సమాజానికి మార్గదర్శకులు

- విద్యాభివృద్ధికి కృషి చేస్తా
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే యాదయ్య







**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** సమాజానికి నిజమైన దిక్సూచి, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఈశ్వరి బ్యాంకెట్ హాల్లో చేవెళ్ల మండలానికి సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు అని అన్నారు. ఒక విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిదే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. బోధన వృత్తి అంటే కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదని క్రమశిక్షణ మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే అసలైన లక్ష్యం అన్నారు. మన జీవితాల్లో తల్లిదండ్రుల తర్వాత గౌరవం పొందవలసిన వారు ఉపాధ్యాయులు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, విద్యార్థుల భవిష్యత్తుకు కట్టుబడి ఉందన్నారు. ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులందరికి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. అలాగే విద్యా రంగా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ ను అభినందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, కేసారం శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంజీరా నీటి సరఫరా" సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి కాలనీలోని పలు వీధుల్లో "మంజీరా నీటి సరఫరా" సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంజీరా పైప్ లైన్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు %ఁ% కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రమణా రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా గౌరవం



**షాద్ నగర్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** స్థానిక ప్రభుత్వపాఠశాల ఫరూక్ నగర్ నందు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అవార్డును అందుకున్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆఫీసులో జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థులలో విజ్ఞాన పిపాసను పెంపొందిస్తూ నైతిక విలువలను బోధించడంలో పత్యేక గుర్తింపును పొందారు. ఆయన ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక విజయాలు సాధించారు. అందులో భాగంగా పురస్కార గ్రహీత మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మాత్రమే కాదు నా పాఠశాల సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ చెందింది అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలుపోతూ మా ప్రాంతానికి ఇలాంటి గౌరవం రావడం గర్వకారణం అన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

## శాస్త్రినగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ మరమ్మత్తు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నానని స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శాస్త్రినగర్ లో రూ. 30 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ మరమ్మత్తు పనులను గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక బస్తీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు కమిటీ హాల్ రేకుల షెడ్డు యొక్క హైట్ పెంచుతూ వధూవరులకు రూమ్ నిర్మాణం కొరకు పనులను ప్రారంభించామని అన్నారు. ఈ కమిటీల వల్ల బస్తీలో ఏ చిన్న కార్యమైన, వివాహమైన అందరికీ అందుబాటులో వచ్చే విధంగా తీర్చి దిద్దడం జరిగిందని, కాబట్టి బస్తి వాసులు ఈ కమిటీలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, రాష్ట్ర నాయకులు కుతాడి రాములు, శివశంకర్ గౌడ్, సాగర్, కృష్ణ, బద్రిశంకర్, అఫ్జల్, బెట్టు శీను, మధు, డబ్బా రాజు, శ్రీను, ప్రభాకర్, ఉదయ్, విశ్వనాథ్ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# హత్య చేసిన పని వాళ్ళను కఠినంగా శిక్షించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ విఫలం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లిలో స్టీల్ వ్యాపారి రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. స్టీల్ వ్యాపారి రాకేష్ భార్యను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళు ను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం అయింది అని, కూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కెపిహెచ్బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు. హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టి సారిచట్లేదు అని అన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని, తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

## హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో బుధవారం హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్ ను పోలీసులను సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, ఈ ఘటనను ఖండించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** హిందూ స్మశాన వాటిక లలో మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు కృషి చేస్తున్నానని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నార ు. కూకట్ పల్లి నియోజక వర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫెరోజ్ గూడ హిందూ స్మశానవాటికలో జరుగుతున్నా మౌలిక వసతులు, సుందరికరణ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక బస్తీ వాసులతో కలిసి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమ ూర్తి, ఎడ్ల ప్రభాకర్, బస్తి పెద్దలు ఎడ్ల సదానంద్, యాదయ్య, బిఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్ష రాలు కాతురాయ కవిత, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ది చెన్నై సిల్క్స్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్లు

**- దసరా, దీపావళి సందర్భంగా ఫెస్టివల్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి**

**- ది చెన్నై సిల్క్స్ స్టోర్ మేనేజర్ నాగేందర్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** ది చెన్నై సిల్క్స్, శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15వ తేదీన స్టోర్ కు సంబంధించి తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్, లేడీస్ వేర్, చిల్డ్రన్స్, మెన్స్ వేర్ తోపాటు వివిధ రకాల వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే దసరా దీపావళిని సైతం పురస్కరించుకొని ఫెస్టివల్ కలె క్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహదీపట్నంలో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్ నాగేందర్, ఏజీఎం రవికాంత్,పిఆర్ఓ యోగానంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లిమెంటేషన్ చేయాలి**

**- బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బీఆర్ఎస్వి శాంతియుత నిరసనలో భాగంగా జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు దగర నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేస్తుంటే అరెస్ట్ చేసి జేఎన్టీయూ పోలీస్ స్టేషన్ కి తరలించడం దారణమని బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్ మాట్లాడతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు గ్రూప్ -1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవో నెం 29 రద్దు చేసి, జీవో నెం 55 ఇంప్లిమెంటేషన్ చేయాలని, గ్రూప్ -1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలని, గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. లేనియడల ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని, గ్రూప్ -1 బీఆర్ఎస్వి అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు, అఖిల్, కళ్యాణ్, రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ దుర్గ, అక్షయ, రమణ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు**

**అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్ నేషనల్ ఇమినైజేషన్ దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్షసమావేశం**

**పాల్గొన్న డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, వైద్య అధికారులు, సూపర్వైజర్, వైద్య సిబ్బంది**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** ఐదేళ్ల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ పోలియో కార్యక్రమము అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్ నేషనల్ ఇమినైజేషన్ దినోత్సవం లో పోలియో కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉప వైద్యాధికారులకు, వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్లకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా శివరాంపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారికి శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్మినేషనల్ ఇమ్మైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమంలో ఐదు ఏళ్ల లోపు వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నవజాత శిశువులకు కూడా వేయాలని కోరారు. అక్టోబర్ 12న ఆదివారం రోజు పోలియో బూతులలో చుక్కలు వేస్తారని 13 నుంచి 15వ తేదీ వరకు గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఐదు సంవత్సర వయసు గల లోపల ఉన్న ప్రతి ఒక్క శిశువులకు కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందిని, ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలను, మహిళా గ్రూపులను భాగస్వామ్యం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఓ డాక్టర్ మురారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శిభ హయత్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ గీత, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సుధ, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వినోద్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాకేష్, డాక్టర్ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం మోడల్ స్కూల్లో నిధుల గోల్ మాల్

## స్కావెంజర్ల జీతాల్లో "స్కాం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" నిధుల మళ్లింపు

## నిరక్షరాస్యులైన స్కావెంజర్లకు పూర్తి జీతం ఇవ్వకుండా అన్యాయం

## అమాయకులను మోసం చేసి వారి నెల నెల జీతాల్లో కోత




**మహేశ్వరం, సెప్టెంబర్ 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మోడల్ స్కూల్లో నిధుల గోల్ మాల్ జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరంలో 27.8.2024 రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు వాటి యొక్క విధులు సంబంధించిన నిధుల గురించి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఉత్తర్వులకు సంబంధించిన లెటర్ నంబర్ 2375777/పి (డి ఎం ఎఫ్ )/2024. ఇట్టి ఉత్తర్వుల ప్రకారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,స్థానిక గ్రామ పంచాయతీలోని మహిళా సంఘ అధ్యక్షురాలు ప్రతి తరగతి నుండి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటార ు.కమిటీ యొక్క విధులుపాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన నిర్వహణ,విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు పుస్తకాలు మధ్యాహ్నం భోజనం వంటివి సమకూర్చడం,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం,పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి చర్యలు తీసుకోవడంపాఠశాల అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం,పాఠశాల అభివృద్ధికి సంబంధించిన నిధుల నిర్వహణ పర్యవేక్షణ,పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి వచ్చే నిధులుపాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు,మైనర్ రిపేరింగ్లకు, అవసరమైన సామగ్రి కొనుగోలుకు పాఠశాల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేకంగా నిధులు విడుదల చేయబడతాయి. ఇట్టి నిధులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం మేరకు వివిధ పనులకు సంబంధించి కేటాయించిన బడ్జెట్ కు అనుగుణంగా ఖర్చు చేస్తారు. పాఠశాలలో పరిసరాలను శుభ్రపరచడం టాయిలెట్స్ క్లీన్ చేయడం మొక్కలకు నీళ్లు పోయడం లాంటి పనులకు సహాయకులను లేదా స్కావెంజర్లను నియమిస్తారు. స్కావెంజర్ల జీతాలు ఆ పాఠశాలలో పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యకనుగుణంగా నిధులు కేటాయిస్తారు. వీరికి సంబంధించి నెల నెల వచ్చే నిధులు కేవలం వీరి జీతాలకే కేటాయించాలి ఇతర అవసరాలకు వాడటం నిబంధనలకు విరుద్ధం పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం జీతాల కోసం నెల నెల నిధులు క్రింది విధంగా కేటాయించబడతాయివిద్యార్థులు 1 నుండి 30 ఉంటే 3000 రూపాయలువిద్యార్థులు 31 నుండి 100 ఉంటే 6000 రూపాయలు, విద్యార్థులు 101 నుండి 250 ఉంటే 8000 రూపాయలు,విద్యార్థులు 251 నుండి 500 ఉంటే 12000 రూపాయలు,విద్యార్థులు 501 నుండి 750 ఉంటే 15000 రూపాయలువిద్యార్థులు 750 పైగా ఉంటే 20000 రూపాయలు,మహేశ్వరం మోడల్ స్కూల్ లో ప్రస్తుతం 825 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా స్కావెంజర్ల జీతాల కోసం గత సంవత్సరం ఆగస్టు నెల నుండి నెలకు 20 వేల చొప్పున ప్రభుత్వం నుండి విడుదలవుతున్నాయి. కానీ మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇ. గోపి కేవలం ఇద్దరు వ్యక్తులని స్కావెంజర్లుగా నియమించి వారికి గత సంవత్సరం ఆగస్టు నెల నుంచి ఒక్కొక్కరికి నెలకు 7000 చొప్పున జీతం ఇస్తూ నిబంధనలకు విరుద్ధంగా ప్రతినెల 6000 రూపాయలు పక్కదారి పట్టిస్తున్నాడు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పుడు దానికి అనుగుణంగా నియమించి అట్టి 20 వేల రూపాయలను కేవలం జీతాలకు మాత్రమే ఇవ్వాల్సింది పోయి అట్టి చిరుద్యోగులను శ్రమదోపిడి చేస్తూ వారికి గౌరవప్రదమైన జీతం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడుపాఠశాల ప్రాంగణం పెద్దగా ఉండడం విద్యార్థులు ఎక్కువగా ఉండడం టాయిలెట్స్ ల శుభ్రత కష్టంగా ఉండడం వలన ఇప్పటివరకు లక్ష్మయ్య, మల్లీశ్వరి మరో ఇద్దరు మహిళలు మొత్తం నలుగురు వ్యక్తులు నెలకు 7000 జీతం సరిపోదని మధ్యలోనే పని మానేశారు. పని మానేసిన వ్యక్తులను విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని గత రెండు నెలల నుంచి మాత్రం రజిత,లావణ్య అనే ఇద్దరు స్కావెంజర్లకు నెలకు పదివేల రూపాయల చొప్పున జీతం చెల్లిస్తున్నాడు. కావున గత పది నెలల నుంచి స్కావెంజర్ల జీతాలను ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా వారికి ఇవ్వకుండా పక్కదారి పట్టించినాడు. గతంలో నెలకు 7 వేల జీతం చాలట్లేదని పని చేసి మానేసినవాళ్లు ఈ కింది నలుగురు వ్యక్తులు లక్ష్మయ్య,లక్ష్మమ్మ,సురేఖ, మల్లీశ్వరి ప్రస్తుతం పని చేస్తున్నవాళ్లు కింది ఇద్దరు వ్యక్తులకు 10 వేల చొప్పున ఇస్తున్నాడు రజిత, లావణ్య పైన పేర్కొన్న ఆరుగురు వ్యక్తుల్లో రజిత అనే వ్యక్తి మాత్రమే మొదటి నుండి చేస్తుంది. లావణ్య అనే వ్యక్తి రెండు నెలల నుండి చేస్తుంది

**మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి అవకతవకలు జరిగిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఎంఈఓ అన్నారు. స్కావెంజర్లకు పూర్తి జీతం ఇవ్వకుండా అన్యాయం జరిగిందని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని అన్నారు. పూర్తి విచారణ జరిపిస్తామని ఎవరికీ అన్యాయం జరగకు ండా చూస్తామని ఎంఈఓ అన్నారు. ఎలాంటి స్కామ్ జరిగిన వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం**

**– మహేశ్వరం ఎంఈఓ కస్న నాయక్**

**మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఇలాంటి అవకతవకలు జరగలేదని ఎవరికి అన్యాయం జరగలేదని స్కావెంజర్ల విషయంలో ఎలాంటి స్కాం జరగలేదని ముందుగా అనుకున్నట్టుగానే వారికి జీతాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.**

**– మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇ గోపి**

# సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**- ఉత్తమ ఉపాధ్యాయురాలు శశికళ ను సన్మానించిన బిజెపి నాయకులు**



**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** సమాజంలోని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులు కీలకపాత్ర వహించి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన కేసారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శశికళను బిజెపి నాయకులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజానికి గురువులు మార్గదర్శకులనీ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శర్వలింగం,కుంచం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్, చేగురి ప్రవీణ్ రెడ్డి, మైపాల్ రెడ్డి, జయసింహారెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# ట్రాఫిక్ పోలీసులకు ఆరోగ్య పరీక్షలు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ విధుల్లో భాగంగా నిత్యం పొల్యూషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే తెలిపారు. తిరుమలగిరిలోని సిటీ న్యూరో సెంటర్లో నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీస్ అధికారులకు,సిబ్బంది,కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించారు. ఈ శిబిరంలో బిపి,బరువు,ఈసిజి, ఆర్ బి ఎస్,సీనియర్ క్రియేటిన్, హిమోగ్లోబిన్, ప్లేట్లెట్ కౌంట్ కోసం ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎసిపి శంకర్ రాజుతో సహా 300మంది పోలీసు సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని ఆరోగ్య సంరక్షణ సేవలను ఉపయోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతు ప్రజల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పనిచేసే ట్రాఫిక్ పోలీసు సిబ్బంది స్వీయసంరక్షణ ఎంతో ముఖ్యం అన్నారు. పోలీసు సిబ్బందికి కష్టమైన విధుల నిర్వహణ షెడ్యూల్ కారణంగా కనీసం ప్రాథమిక వ్యాయామానికి కూడా సమయం దొరకడం లేదని అన్నారు. వారి ఆరోగ్య శ్రేయస్సును నిర్ధారించడానికి సంవత్సరానికి ఒకసారైనా సమగ్ర ఆరోగ్య తనిఖీలు అవసరమని వ్యాఖ్యానించారు. ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఎసిపి,తిరుమలగిరి ఇన్ స్పెక్టర్ ఎల్ మధుబాబు,సిబ్బందిని డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.



# బీసీ సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం

**- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య**

**మహేశ్వరం, సెప్టెంబర్ 11,(ప్రజా జ్యోతి)** బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు ఆర్ డి ఓ కి బీసీ సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య మాట్లాడుతూ బీసీలు ఎదురుకుంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఎంపీటీసీ లకు సర్పంచులకు వర్డ్ సభ్యులకు ప్రతి గ్రామంలో జనాభా ప్రతిపాదిక రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. బీసీ బందు బడ్జెట్ లో ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో నామినేట్ పోస్టులలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ప్రైవేట్ రంగంలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. ఆర్థికంగా వెనుకబడిన పది శాతం కోటాలపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక కోణంలో వర్తింపజేయాలి. రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుండి మేలుకోవాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల పిల్లలకు న్యాయమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కేంద్ర బీసీలకు ఇతర వర్గాలకు ఇండ్లు మంజూరు చేసి ఇంటికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు ఆర్థిక అభివృద్ధిక చేతి వృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి చిరు మధ్యతరగతి వ్యాపారులకు బ్యాంకులతో సంబంధం లేకుండా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలి. మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేకుండా 10 లక్షల రూపాయలు వరకు రుణాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ వెంటనే హామాలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు బీసీ సంఘం మహేశ్వరం మండలం కన్వీనర్ రాపోలు రమేష్. బీసీ సంఘం బాలాపూర్ మండల కన్వీనర్ డి. శంకరయ్య. బీసీ సంఘం కందుకూరు మండల కన్వీనర్ బి. రామచద్రయ్య. రాజు. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సంవత్సరాల తరబడి పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ మోండా డివిజన్ వెస్ట్ మారేడ్ పల్లి శంకర్ నగర్ లో 40లక్షల 50వేలతో స్ట్రాం వాటర్ డ్రైనేజీ,సిమెంట్ రోడ్డు నిర్మాణం,మారేడ్ పల్లి శ్మశాన వాటికలో 8లక్షల 50వేల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత పాలకుల హయాంలో 10సంవత్సరాలనుండి కాలనీలలో బస్తీల సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యలు పేరుకుపోయాయని,తాను ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గానికి ప్రాధాన్యతనిస్తు నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల విజయలక్ష్మిల సహకారం ఎప్పటికి మరువలేనిదని అన్నారు. అనేక సంవత్సరాలనుండి పరిష్కారానికి నోచుకోని తమ సమస్యలను పరిష్కరించడంతో కాలనీ,బస్తీవాసులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేష్ యాదవ్,బద్రీనాథ్ యాదవ్,సంతోష్ యాదవ్,అరవింద్ యాదవ్,నందికంంటి రవి,ధనలక్ష్మి,వరలక్ష్మి,శేఖర్ ముదిరాజ్,బాబూరావు ఆయా బస్తీల వాసులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధే ప్రధాన లక్ష్యం..

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)**కంటోన్మెంట్ నియోజకవర్గంలో కనీస అభివృద్ధికి నోచుకోని కాలనీలను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. నియోజకవర్గంలోని 7వ వార్డు పరిధిలోని ఐఓబి,రవి,బంజారా కాలనీలను స్థానిక కాలనీ వాసులతో కలసి ఎమ్మెల్యే గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలవాసులు పలు సమస్యలను ఆయన తీసుకువచ్చారు. ముఖ్యంగా అంతర్గత రహదారులు వేయాలని,ఖాళీగా ఉన్న పార్కు స్థలాన్ని అభివృద్ధి పరిచి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే ఆయా కాలనీల ప్రజలకు ప్రయోజనం ఉంటుందని కాలనీల వాసులు ఎమ్మెల్యే కు వివరించారు. అన్ని కాలనీలను కలియతిరిగి ఎమ్మెల్యే వారితో మాట్లాడుతు సమస్యలను పరిష్కారం చేసే బాధ్యత తనదేనని,ఆయా కాలనీల వాసులు కలసికట్టుగా చర్చించుకుని సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే,కంటోన్మెంట్ సిఈఓ కు వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాగినేని సరిత,కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతో ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలి
- ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి





**యాచారం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఇతరులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలతో ప్రజల్లో ప్రజాదరణ పొందుతుందని ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద యూరియా ఉన్నా యూరియా సరఫరాలో మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించే పనిగా పెట్టుకుందని అన్నారు. ప్రభుత్వాలను కూలదోసే పనికి బిజెపి సిద్దపడిందని తెలంగాణలో కూడా ఏదో అలజడి సృష్టించాలన్న ఆలోచన ధోరణితో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి తెలంగాణ నుంచే దశా దిశా చేయనున్నారని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో అసెంబ్లీలో, క్యాబినెట్ లో తీర్మానం చేస్తే రెండింటికి విలువ లేదా అని ప్రశ్నించారు. ప్రజలకు ప్రభుత్వానికి గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ తలొగ్గి బిల్లును ఆమోదించారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే ప్రజా ప్రభుత్వం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేలా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు విస్తృతంగా సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి గజ్జ రామకృష్ణ యాదవ్, దెంది రామ్ రెడ్డి ముచ్చర్ల సంపత్ కుమార్, వరికుప్పల సుధాకర్, పొలముని రామకృష్ణ, అరవింద్ నాయక్, దూస రమేష్, బందే రాజశేఖర్ రెడ్డి, మస్కు ఈశ్వర్, వెంకట్ రెడ్డి, గులాం అక్బర్, వరికుప్పల తిరుమలేష్, జయప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహ కల్ప సంక్షేమ సంఘం ఎన్నికలు 2025...

## - ప్రియమైన సోదరీ, సోదర మణులారా!!

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జగద్గిరిగుట్ట, రాజీవ్ కల్ప కాలనీలో 1779 కుటుంబాబు నివాసుముంటున్నాయి. ఈ గృహల ఆరాట్మెంట్ జరిగి నేటికి 16 సంవత్సరాలు గడిచినవి. కాలం గడిచినది కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఎవరికి వారే యమునాతీరే అన్నచందాన మన ఆర్ జి కే కాలనీ తయారైంది. భౌగోజక సామాజిక పరిస్థితులే మారిపోయాయి. ఈ మన %=+ఖ% కాలనీని సమస్యల వలయంలోకి నెట్టేసి గత ఎన్నికల్లో గెలిచిన పాలకులు మట్టుకు కుటులైనారు. ఇంకెంత కాలం సమస్యల వలయంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుదాం. ఇకనైన సమస్యల వలయం నుండి బయటికి తీసి అభివృద్ధి పథంలో వడిపిండడానికి మనకుఈ ఎన్నికలే మంచి తరుణం. మన పట్టిపీడిస్తున్న సమస్యలనేకం ముఖ్యంగా మన కాలనీలో మౌళిక సదుపాయ సమస్యలు ఆధ్వాన్న స్థితిలో వున్నాయి. అందులో అతిముఖ్యమైనది మన బ్రతుకులని అతలాకుతలం చేస్తున్నది పట్టి కుదిపేస్తున్నది నీటి సమస్య1. నీటి సరఫరా ఒకే మోటర్ పై మనం నీటిని ఆధారపడడం ఆ మోటర్ కాస్త అప్పుడప్పుడు చెడిపోవడం మనకు కూడా అందుబాటులో లేకపోవనం మనలను నరకయాతన పడేటట్లు చేస్తున్న అతిపెద్ద సమస్య2. బస్సుల సౌకర్యం లేక మన కాలనీ ప్రజల పడుతున్న ఇక్కట్లు అంతా ఇంతాకాదు. 3. మన కాలనీలోని ఖాళీ స్థలాలు కబ్జాలకు గురయ్యాయి. 4. మన కాలనీ పసిపిల్ల విద్య, ఆరోగ్య పరిరక్షణకై శాశ్వత ప్రతిపాదికన అంగవాడీల ఏర్పాటు. 5. మన కుటుంబాలో జరిగే శుభకార్యాలు జరుపుకోవడానికి మవ కాలనీకి ఒక కమ్యూనిటి హాల్ లేకపోవడం దురదృష్టకరం6. ఇప్పటి వరకు మనము పొడిగించి కట్టుకున్న రూములను కూడా రిజిస్ట్రేషన్ డాకుమెంట్లలో పొందుపరచడానికి కృషి చేస్తాను. మన కాలనీలో కొత్తగా ఇండ్లు కొన్న యజమామలకు సమస్యగా మారచటువంటి కంటి సేల్ ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పేపర్స్ 7 గూర్చి ఇబ్బంది పడుతున్న యజమామలు బ్యాంకులో ఇల్లు రుణాన్ని పూర్తిగా చెల్లించి న్ ఓ సి తీసుకోని ఒరిజినల్ డాక్యుమెంట్స్ లేని వారికి బ్యాంకులో ఉన్న ఇంటి పేపర్స్ బేషరతుగా ఇప్పించగలను. (ఇంకా అనేక మనకాలనీ సమస్యల పరిష్కారానికై నేను ముందుండి పోరాడుతానని మీకు నా మాటిస్తున్నాను. ఈ ఎన్నికల్లో దయచేసి నన్ను గెలిపించి నాకోక ఆవకాశాన్నిచ్చి చూడండి)గత ఎన్నికల్లో గెలిచిన మాజీ అధ్యక్షుల నిర్వాకాలంలో వారేం చేసారో మనందరికి విదితమే, కాలనీ సంక్షేమ పేరు చెప్పుకుని ఎంతెంత దండుకున్నారో మనకు తెలుసు, చివరిసారి 2019 లో జరిగిన ఎన్నికల్లో గార్లపాటి ప్రభాకర్ గెలిచిన సంగతి మనందరికీ తెలిసినదే. అతని అధ్యక్షతన కాలనీ ఎంతటి ఆధ్వాన్న స్థితికి వెళ్ళిందో మనందరికి తెలుసు, కాలనీ ఆభివృద్ధి గాలికి వదిలేసి తన అధ్యక్ష పదవిని అడ్డు పెట్టుకుని సొసైటీ పేరు మీద అతను చేసిన అవినీతి ఆగడాలు అంతా ఇంతా కాదు. తన పదవి కాలం 2019 నుండి 2023 వరకు అతని అవినీతి బాగోతం సొసైట్ పేరిట అతని అధ్యక్ష పదవి చాటున ఏకంగా ప్రజల నుండి వసూలు చేసిన నీటి బిల్లుల డబ్బులు వారే స్వయంగా చెప్పిన లెక్క ప్రకారం 13 లక్షల, 30 వేలు వసూలు చేసినాడు కానీ నీటి బిల్లు గాని కరెంట్ బిల్లు గాని చెల్లించక పోగా తమ సొంత ఖర్చులకు వాడుకొని కాలనీ ప్రజల మీద కరెంటు బిల్లులు బకాయి 20 లక్షల రూపాయలు బకాయి సుమారుగా 3 కోట్ల పైచిలుకు ప్రజల పైన భారం వేసినాడు. నీటి కష్టాలకు కరెంటు కష్టాలకు ముఖ్య కారణం గౌరవ నీయులైన మాజీ అధ్యక్షులు 71.5 లక్షల పైన దండుకొని దుర్వినియోగ పరిచినట్టు మనకందరికీ తెలిసినదే. మన గృహాల ఎక్స్టెన్షన్ సమయంలో వకీలుకు ఇవ్వాలని మనందరి దగ్గర 500/- చొప్పున వసూలు చేసిన బాపతు తాలూకు 8.5లక్షలు ఇందులో వకీలుకిచ్చినది. అక్షరాల 2 లక్షల 30 వేలుమిగితా 6 లక్షల 20 వేలు డబ్బు స్వాహా, ఇవి అధికారికంగా అతను చెప్పిన లెక్కలి అనధికారికంగా ఇంకింతే వుంటుందో మనము ఆలోచించాలి. మన ఆర్ జి కే కాలనీలో దాదాపు 500 వందల ఇండ్ల క్రయ విక్రయాలు జరిగాయి. అలా అమ్మిన వాళ్ళ వద్ద నుండి కొన్నవాళ్ళ వద్ద నుండి 5000 చొప్పున ఒక ఇంటికి 10,000 సొసైటీకి కట్టవలసినదేనంటూ బలవంతంగా వసూలు చేసిన బాపతు లెక్కలు 500 ఇండ్లు %శ% 10 వేలు =50 లక్షలు వసూలు చేసాడు. మన గృహాల ఎక్స్టెన్షన్ సమయంలో ట్రాన్స్ఫార్మర్లు అడ్డుగా వున్నాయని వాటిని పక్కకు తొలిగించడానికి ఒకొక్క గృహం వద్ద సమాలు చేసాడు. అలా 8 ట్రాన్స్ఫార్మర్లకు వసూలైన మొత్తం బాపతు 30 లక్షల వరకుంటుంది. చి మన రాజీవ్ గృహకల్ప కాలనీ మొత్తం 2476 ఎకరాల్లో విస్తీర్ణమైవుంది. నందులో గృహ సముదాయం 5.80 ఎకరాల్లో విస్తీర్ణమైవుంది. భవిష్యత్తు అవసరాలకై 9.37 ఎకరాలు కెటాయింటబడినది. వాణిజ్య అవసరాలకై 3.74 ఎకరాల కెటాయించబడినది. పౌరా సౌకర్యాలకై డ్రైనేది, మోరీలు, నీటి కుంటలు, చెట్లు, పుట్టలు వగైరా లాంటి కొరకు కెటాయించిన స్థలం 1.25 ఎకరాలు, ఖాళీ స్థలం (అదనపు వసతులకై) 2.77 ఎకరాలలు, రోడ్డుకై కెటాయించిన స్థలం 4.86 ఎకరాలు మొత్తం కలిపితే 24.78 ఎకరాల స్థలం మనది. గత సొసైటీల పరిపాలనలో ఎన్ని ఎకరాల స్థలం కబ్జాకి గురైందీ మనందరికీ తెలిసినదే, గత పరిపాలకుల హస్తవాసి లేకుండా ఈ శబ్దాలు జరగడం అసంభవం. ముఖ్యంగా 2019 నుండి 2023 మధ్య కాలంలో కొన్ని ఎకరాల స్థలం విపరీతంగా కబ్జాలకు గురైనాయి. అప్పటి సొసైటీ పరిపాలకులు ఎందుకని పోరాడి కష్టాల ఆపలేదు ? వీరికెంత ముట్టింది? ఈ కబ్జాలన్నీ వీరి కమసన్నల్లోనే జరిగించినదానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి ములికి? ఎక్కడెక్కడ కబ్జాలను గురైన స్థలాలన్ని ప్రభుత్వ సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్ళి సాధ్యమైంత వరకు నెవక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాను. ఇక ముందు మన స్థలం కర్జానికి గురి కాకుండా మన కాలనీలో చుట్టూ కంచె వేయించి ప్రభుత్వ బోర్డులేర్పాటు చేయిస్తానని మాట మున్నాను. నాకొక్క అవకాశమిచ్చి చూడండి. చివరగా మీ అందరి సహకారముంటే నా అధ్యక్షతన సొసైటీ ఏర్పడ్డాక గత పాలకులు స్వాహా చేసిన 99 లక్షలు తీసుకురాలేదు అందులోకొంతైనా వారి నుండి నుమాలు చేయించి కాలనీ ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తానుపారదర్శకత, దక్షిత సమర్ధత, జవాబుదారీతనము, ప్రజలకు అందుబాటులో వుండడం, కాలనీ సమస్యలని త్వరితగతిన పరిష్కరించడం, కాల అభివృద్ధి సథంలో పయనింప చేయడమే నా లక్ష్యాలని మీకు నేను హామీ ఇస్తున్నాను. మీ అమూల్యమైన ఓటు నాకు వేసి చ గెలిపించి నొక్క ఆవకాశమివ్వమని మన ఆర్ జి కే కాలనీ వాసునందరినీ వేడుకొంటున్నాను.

# శంషాబాద్ లో భారీ వర్షం

**- ఎర్రగుంట తండలో ఇండ్లలోకి చేరిన వరద నీరు**
**- తండాలో మోకాళ్ళలోతు నీటిలో ప్రజలు ఇక్కట్లు**
**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో గురువారం భారీ వర్షం పడడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శంషాబాద్ మండలం అల్లికోల్ తాండ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఎర్రగుంట తండాలోకి భారీ వర్షానికి పైనుంచి పెద్ద ఎత్తున వరద రావడంతో తాండ మొత్తం నీట మునిగింది ఆ వరద నీరు అంతా ఇండ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వర్షం పడ్డప్పుడల్లా భారీగా అల్లికోల్ తాండవైపు నుంచి వరద నీ రావడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం ఇలాగే కాలనీ మొత్తం వరద నీటిలో మునిగిపోవడం జరుగుతుందన్నారు. వరద నీటితో ఇంట్లో ఉండాలన్న, వంట చేసుకోవాలన్న, చిన్నపిల్లలు, వృద్ధులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వరద కాలువను పునరుద్ధరించి ఎర్రకుంట తండాలోకి వరద నీరు రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# హయత్ నగర్ లో కుండపోత వర్షం

**జలదిగ్బంధనంలో హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి**
**వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**
**జనజీవనం అస్తవ్యస్తం**










**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** బుధవారం కురిసిన భారీ వర్షం తో విజయవాడ జాతీయ రహదారిని వరద నీరు ముంచెత్తింది. విజయవాడ జాతీయ రహదారి వనస్థలిపురం, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్ లో రోడ్డు మొత్తం వర్షపు నీటితో నిండి చెరువును తలపించాయి. మధ్యాహ్నం సమయంలోనే ఆకాశంలో దట్టమైన నల్లటి మేఘాలు కమ్ముకొని మధ్యాహ్నం సుమారు మూడు గంటల పాటు కుండపోతగా వర్షం కురవడంతో కాలనీలు రోడ్లు వరద నీటితో మునిగిపోయాయి. హయత్ నగర్ శ్రీనివాస హాస్పిటల్ కమాన్ కు ఎగువన ఉన్న కాలనీల నుండి వరద నీరు భారీగా దిగువకు వచ్చి విజయవాడ జాతీయ రహదారి శ్రీనివాస హాస్పిటల్ ముందుకు చేరడంతో జాతీయ రహదారిపై వరద నీరు నిలిచి జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఓ వ్యక్తి వరద నీటిలో నడుస్తూ గుంత ఉన్న విషయాన్ని గమనించక క్రింద పడిపోయాడు. దీంతో విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. హయత్ నగర్ ఆర్టీసీ బస్సు డిపో ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచి నిండుకుండను తలపించింది. హయత్ నగర్ లోని భాగ్యలత పుల్లారెడ్డి స్వీట్స్ షాప్ ఎదురుగా భారీగా నీరు చేయడంతో వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని సిటీ మోడల్ హై స్కూల్ సమీపంలో విజయనగర్ కాలనీ కమాన్ వద్ద భారీగా నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఆటోనగర్ నుండి పెద్ద అంబర్పేట్ వరకు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. కొన్ని కాలనీలో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. లోతట్టు కాలనీలో ఎగువ నుండి వచ్చిన వరద నీటితో పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు మొత్తం వరద నీటితో నిండి ఉండడంతో ఎక్కడ గుంతలు, స్పీడ్ బ్రేకర్లు, ఎత్తు పల్లాలు ఉన్నాయో తెలియక భయం గుప్పిట్లో వాహనాలు నడుపుతూ మెల్లగా ముందుకు సాగారు. కుండపోత వర్షం కారణంగా మొత్తం మీద వాహనదారులు, స్కూల్ విద్యార్థులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న నీటిలో నుండి వెళ్తున్న ఆటో సడన్ గా ఆగిపోవడంతో ఆటో వాళ్ళ ఆటో నెట్టుకుంటూ వెళ్లడం కనిపించింది. ఈ మధ్యకాలంలో ఇంత భారీ వర్షం కురవడం మొదటిసారి అని ప్రజలు అనుకుంటున్నారు.

# లెఫ్ట్ ఓవర్ పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

**-పి.ఆర్.ట్.యు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి**
**-స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ కుమార్ నికోలస్ వినతి పత్రం అందజేత**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** గత మాసంలో తెలంగాణ విద్యా శాఖ చేపట్టిన జిహెచ్ఎం, ఎస్.ఏ, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం పదోన్నతుల వల్ల దాదాపు అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరిందని, అయితే వివిధ కారణాల వల్ల జిహెచ్ఎం, ఎస్.ఏ, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం లుగా కొందరు నాట్ విల్లింగ్ ఇచ్చినందున ఖాళీలు మిగిలిపోయాయని కాబట్టే ఈ దసరా సెలవులలో అట్టి ఖాళీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ కుమార్ నికోలస్ ను పి.ఆర్.ట్.యు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని బృందం గురువారం స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కోరింది. దీనిపై నవీన్ కుమార్ నికోలస్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొని పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాలల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు(స్కావెంజర్లు) ఎఫ్.ఆర్.ఎస్ అమలును నిలిపివేయాలని, పాఠశాలల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులు కేవలం మౌఖికంగా పనిచేస్తున్నారని, వారి పేరు పాఠశాల రికార్డులో లేదని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారానే వేతనం చెల్లించడం జరుగుతుందని డైరెక్టర్ కు హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. వారు పాఠశాల ఉదయం 9 నుండి 4.15 గం. వరకు పని చేయరని డైరెక్టర్ కు వివరించగా వెంటనే స్కావెంజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ అమలు ను నిలిపివేస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ రావు, స్పౌజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వివేక్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యాంబాబు, భూపతి సింగ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా కె. నరసింహ



**ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం**
**ఉత్తమ హెచ్ఎం ను సన్మానించిన టీచర్ల బృందం**
**నిబద్ధత అంకితభావం ఉత్తమ హెచ్ఎంను చేశాయి**

**యాచారం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** పాఠశాల, పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడికి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు పొందడంతో ప్రధానోపాధ్యాయుడిని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. మండల కేంద్రంలోని స్థానిక యాచారం జడ్పీ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న కే నరసింహ ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డిఈఓ సుశీందర్ రావు చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా గురువారం నరసింహకు పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. నరసింహ చేసిన సేవలను పాఠశాల ఉపాధ్యాయ బృందం కొనియాడారు. వృత్తి పట్ల అంకిత భావం, నిబద్ధత ఉత్తమ ప్రధానోపాధ్యాయుల స్థాయికి తీసుకొచ్చాయన్నారు. అటు పాఠశాల ఇటు విద్యార్థుల మరింత సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహ మాట్లాడారు. ఉత్తమ అవార్డు పొందడంలో తన కృషితోపాటు ఉపాధ్యాయుల, విద్యార్థుల, తల్లిదండ్రుల సహకారం ఉందన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు అభివృద్ధికి మరింత సేవ చేయడానికి అవార్డు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆనంద్ జోసెఫ్, భోజయ్య, గోవర్ధన చారి, గోపాల్, జగదీష్ కుమార్, వెంకట్ రెడ్డి, విజయకుమారి, నీరజ, మమత పాల్గొన్నారు.

## ఘనంగా వెల్ ఫిట్ క్లబ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లో గురువారం వెల్ ఫిట్ క్లబ్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ ధనరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి వెల్ ఫీట్ క్లబ్ నిర్వాహకుడు శ్రీకాంత్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని అన్నారు. ఉద్యోగానికి వెళ్ళిన చోట ఉదయం నుండి సాయంత్రం వరకు కుర్చీలకు అతుక్కుపోయి ఉద్యోగం చేయడంతో శరీరానికి వ్యాయామం లేకుండా పోతుందన్నారు. దీంతో ఓ వయస్సు దాటిన తరువాత అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. సరైన వ్యాయామం లేకపోవడం వల్ల కూడా గుండె సంబంధిత వ్యాధులు తలెత్తే అవకాశం ఉందన్నారు. అందుకే రోజులో కొంత సమయం వ్యాయామానికి కేటాయించి శరీరాన్ని దృఢంగా ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. జిమ్ నిర్వాహకుడు శ్రీకాంత్ ఇంజాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఇక్కడ వెల్ ఫీట్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం నిర్వాహకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ మనసు ప్రశాంతంగా ఉంటేనే శరీరం బాగుంటుందని, అలాగే శరీరానికి వ్యాయామం కూడా చాలా ముఖ్యమని అన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్ల కోసం ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తున్నామన్నారు.

## కవితకు చింతమడక వాసుల ఆహ్వానం

### ఈనెల 21న ఎంగిలిపూల బతుకమ్మకు రావాలని పిలుపు

### పెద్దసంఖ్యలో తరలివచ్చిన చింతమడక గ్రామస్తులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో ఆమె తండ్రి కేసీఆర్ సొంత ఊరు అయినటువంటి చింతమడక గ్రామస్తుల భేటీ పాల్గొన్నారుబంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన చింతమడక గ్రామస్తులు తరలి వచ్చినారుఈనెల 21న ఎంగిలి పూల బతుకమ్మ పండుగకు రావాలని ఆహ్వానం అందించారు అనంతరంకవిత స్పందిస్తూ.. గొప్ప ఉద్యమకారుడిని కన్న గొప్ప ఊరు మా చింతమడక.. ఇంత పెద్ద సంఖ్యలో వచ్చి నన్ను బతుకమ్మకు పిలవటం సంతోషంగా ఉందని అన్నారు తాను చింతమడక నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు.. తన చిన్నప్పుడు చింతమడక లో బతుకమ్మ ఆడిన రోజులు ఇంకా కండ్ల ముందే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.. ఈ సమయంలో మీరంతా వచ్చి ఆహ్వాన పలకటం చాలా సంతోషదాయకమని ఈ సందర్భంగా అన్నారు

## అభివృద్ధే ఏకైక లక్ష్యం

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి మన్సూరాబాద్,** సి ఆర్ ఎన్ క్లేవ్ కాలనీలోని పోచమ్మ దేవాలయంలో రానున్న విజయదశమి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పరిసర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడానికి రూ" 4. 3 లక్షల వ్యయంతో దేవాలయం చుట్టూరా ప్రారంభమైన సీ.సీ పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా పరిశీలించారు ఆయనతో పాటు పోచమ్మ టెంపుల్ కమిటీ సభ్యులు కూడా హాజరై పనుల పురోగతిని గమనించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, శ్రద్ధగా పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచనలు జారీ చేశారు. భక్తుల భద్రత, రాకపోకలకు ప్రాధాన్యతనిస్తూ ఈ సీ.సీ పనులు అత్యంత నాణ్యతతో చేయాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల కోసం ఎటువంటి లోటు లేకుండా మన్సూరాబాద్ డివిజన్ కు నిధులను వినియోగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, శ్రీధర్ గౌడ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు నిరంతరం కృషి

### - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హరిహర పురం కాప్రాయి చెరువు పరివాహక ప్రాంతాల్లో విపరీతమైన దోమలు పెరిగిపోవడంతో ఇబ్బందికరంగా ఉందని విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ దోమల నివారణకు చెరువులో దోమల నివారణ మందు డ్రోన్ సహాయంతో పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో దోమలు బెడద ఎక్కువగా ఉందని వర్షాకాలంలో దోమలు విపరీతంగా వృద్ధి చెందడంలో పాటు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు మరియు డ్రోన్ సహాయంతో హరిహరపురం కాప్రాయి చెరువులో దోమల నివారణ మందు పిచికారి చేయించడం జరిగిందని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను నివారించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏ ఈ రవీందర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,కాలనీ అధ్యక్షులు



శంకరయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ఆలయ ట్రస్ట్ ఈ నారాయణరెడ్డి, ట్రెజరర్ రవీందర్ కుమార్, కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వీ, కార్యవర్గ సభ్యులు సుధాకర్, కాలనీ సభ్యులు సత్యనారాయణ, రాములు, లక్ష్మణ్ రెడ్డి, రంగనాథ్ మరియు శానిటేషన్ ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య ఎస్ ఎఫ్ ఏ పెంటమాలజీ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

# పల్లెల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### - చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### - సీసీ రోడ్డు అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన ఎంపీ



**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** పల్లెల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి, ఆలూరు గ్రామాలలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు అండర్ డ్రైనేజ్ పనులను మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎంపీ నిధులు ఐదు లక్షలతో ఆలూరు గ్రామంలో సిసి రోడ్డు, 9 లక్షల నిధులతో తంగడపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులను కేటాయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర





కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, పాండురంగారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, ఇంద్రసేనారెడ్డి, కృష్ణమోహన్, అభిలాష్, అశోక్, అభిషేక్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కుమ్మరి కృష్ణ, మోహన్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, బర్ల కృష్ణ, చేకూరి ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాఘవేందర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పు

### - ర్యాగింగ్ అనేది చట్ట విరుద్ధం

### - నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి

### - గండిపేట లోని సిబిఐటి కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం పాల్గొన్న నార్సింగి సీఐ హరికృష్ణ రెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా గండిపేటలోని సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నార్సింగి సిఐ హరికృష్ణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎవరు జల్సాలకు అలవాటు పడి జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. ర్యాగింగ్ అనేది చట్ట విరుద్ధమని ర్యాగింగ్ కు ఎవరు చేసిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ర్యాగింగ్ అనేది మన సంస్కృతి కాదని దానికి విద్యార్థులందరూ వ్యతిరేకించి అందరూ కలిసిమెలిసి ఉండి మంచిగా చదువుకోవాలన్నారు. నేటి విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగి కొత్త టెక్నాలజీని కనుగొని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. సిబిఐటి కళాశాల యాజమాన్యం లింగారెడ్డి, శ్రీధర్, ఎస్సై మురళీధర్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలం, మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. చేవెళ్ల మండల పరిధిలోని సింగప్పగూడ గ్రామంలో 30 లక్షల నిధులతో సిసి రోడ్లు, ఐదు లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ఎన్కెపల్లి గ్రామంలో 20 లక్షల సిసి రోడ్లు 10 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ఈర్ల పల్లి గ్రామంలో 40 లక్షలతో సిసి రోడ్లు 5 లక్షలతో స్ట్రీట్ లైట్స్,10 లక్షల నిధులతో హైమాక్స్ లైట్స్, చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మల్కాపూర్ వార్డులో 30 లక్షల నిధులతో సీసీ రోడ్లు, పామెన వార్డులో 30 లక్షల నిధులతో సిసి రోడ్లు, 30 లక్షల నిధులతో పర్మిషన్ రోడ్లకు చేవెళ్ల పట్టణ కేంద్రంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లకు స్థానిక నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. చేవెళ్లలో సమస్య రహిత గ్రామాలను నిర్మించడమే లక్ష్యం అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని గుర్తు చేశారు. చేపట్టాల్సిన పనులను సకాలంలో పూర్తిచేసి చేవెళ్ల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు. గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు బండారు శైలజ ఆగిరెడ్డి, దవల్ గారి గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, సత్తయ్య, మల్లేష్, నరేందర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, యాదిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, బ్యాగరి శ్రీనివాస్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, విజయ్, సాయి కుమార్ గౌడ్, దయాకర్, చేవెళ్ల మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, రవీందర్, పొట్ట ప్రశాంత్, సున్నపు మాణిక్యం, తలారి కృష్ణ, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తుర్కకాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి కి వినతి

**- మేడ్చల్ జిల్లా తుర్కకాశ అధ్యక్షులు ఎస్.కె మౌలానా**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి)** తుర్క కాశ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా తుర్క కాశ సంఘం అధ్యక్షులు ఎస్.కె మౌలానా అన్నారు. ఈ మేరకు గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.కె మౌలానా మాట్లాడుతూ.....45 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్, రాయి కొట్టే కార్మికునికి ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను మా సంఘం సొసైటీకి ఇవ్వాలని, పైన తెలిపిన సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి నీ కోరడం జరిగిందని అన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి తుర్కకాశ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ వార్డు సభ్యులు యాదగిరి, లక్ష్మాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గౌటే గోపాల్, నాయకులు భూపాల్ రెడ్డి, యు రాములు గౌడ్, మర్యాల వీరేశం గుప్తా, తుర్క కాశ సంఘం నాయకులు ఉన్నారు

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కలిసిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన నివాసంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా ఉన్నారు.

# మజీద్‌పూర్ పాఠశాలను సందర్శించిన న్యూఢిల్లీ ప్రొఫెసర్ పద్మ యాదవ్

**- కార్పొరేట్ స్కూల్ కు దీటుగా ఉందంటూ కితాబు.**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలను ఎన్.సి.ఈ.ఆర్.టి న్యూఢిల్లీ ప్రొఫెసర్ పద్మా యాదవ్ గురువారం సందర్శించారు. ఎ స్టడీ ఆన్ ఎఫ్.ఎల్.ఎన్ ఇనీటియేటివ్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది. ఆమెతో పాటు జె.శ్రీనివాసులు (ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీ సభ్యుడు) కూడా పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ %ఢ% న్యూమరసీ ( ఎఫ్.ఎల్.ఎన్ ) కార్యక్రమాన్ని సమీక్షించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఈ కార్యక్రమం అమలు విధానాన్ని విశ్లేషించారు. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు అనుభవాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు బోధన ప్రమాణాలు, శిక్షణా పద్ధతులు అన్నీ కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయంటూ ప్రొఫెసర్ పద్మ యాదవ్ ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా సమావేశమై, ఉపాధ్యాయుల పట్ల వారి స్పందనలు పాఠశాల అభివృద్ధి పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మొత్తం విద్యా వాతావరణాన్ని పరిశీలించిన ఎస్సీఈఆర్టీ బృందం మజీద్‌పూర్ పాఠశాలను ఒక ఆదర్శ విద్యాసంస్థగా గుర్తించింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల విద్యాశాఖ అధికారి( ఎంఈఓ ) జగదీశ్వర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. మజీద్ పూర్ పాఠశాలను ఆదర్శ విద్యా సంస్థగా గుర్తించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే




**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ ఎస్ఏపి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ దేవకి దేవి, డాక్టర్ కాంచనలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. కళాశాల అనేది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే వేదిక అని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు చురుగ్గా పాల్గొని సమగ్ర అభివృద్ధి సాధించాలన్నారు. నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాల పెంపులో గ్రంధాలయాలు కీలకం

**-విశ్వ పౌండేషన్ సభ్యురాలు పద్మజ**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి)** విద్యాప్రమాణాల పెంపులో గ్రంథాలయాలు కీలకం గా నిలుస్తాయని, విశ్వ ఫౌండేషన్ సభ్యురాలు పద్మజ అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ జగన్ గూడ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల(బాలురు)లో గ్రంథాలయానికి అవసరమైన సుమారు 500 పుస్తకాలను, కుర్చీలను టేబుల్ లను విశ్వ ఫౌండేషన్ ఫౌండర్ ఎర్ర శ్రీనివాస్ విరాళంగా ఇవ్వగా గురువారం విశ్వ ఫౌండేషన్ సభ్యురాలు పద్మజ, విశ్వ ఫౌండేషన్ డైరెక్టర్ ఎర్ర నర్సింగరావు గారితో కలిసి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఇలాంటి గ్రంథాలయాలు బలం చేకూరుస్తాయని, పాఠశాలకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ ఫౌండేషన్ సభ్యులు కృష్ణవంశీ, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆధునిక విధానాలతో స్మార్ట్ పోలీసింగ్



**మేడ్చల్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** కమ్యూనిటీ కనెక్ట్ డిజిటల్లీ లవరేజింగ్ సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలాగే డ్రోన్ టెక్నాలజీ అనే రిఫ్రెషర్ శిక్షణను గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ కండ్లకోయలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో మూడు రోజులు విజయవంతంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ పి. మాధుకర్ స్వామి గురువారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 12 జిల్లాల నుండి 100మంది పోలీసు అధికారులు పాల్గొనట్లు తెలిపారు. పోలీస్ అధికారుల డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడం,ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా స్మార్ట్ పోలీసింగ్ మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ రిఫ్రెషర్ కోర్సు ద్వారా విలువైన ప్రాక్టికల్ అవగాహన లభించడంతో పాటు,ఇంటర్-డిస్ట్రిక్ట్ సహకారానికి వేదిక కల్పించబడిందన్నారు. ఈ సృజనాత్మక కోర్సు తెలంగాణ పోలీస్ విభాగం యొక్క ప్రజా భద్రత,స్మార్ట్ టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్ పట్ల అంకితభావాన్ని ప్రతిబింబించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణుడు ప్రమీల్ అర్జున్,టీమ్,సైబర్ క్రైమ్ ఫ్యాకల్టీ కె. అఖిలేశ్, మోటివేషనల్ స్పీకర్ శ్రీపాదరం,పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కె. వి. విజయ్ కుమార్,డీఎస్పీ, ఇన్స్పెక్టర్లు,కాలేజ్ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యధిక ప్రోటీన్ తో ఆటాను విడుదల చేసిన ఐటీసీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు నంబర్ వన్ ప్యాకేజ్డ్ ఆటా ఆశీర్వాద్ తమ కొత్త ఆవిష్కరణ 'అత్యధిక ప్రోటీన్ తో ఆశీర్వాద్ గోధుమపిండిని ప్రకటించింది. ఈ కొత్త ఆవిష్కరణ రోజూవారీ ప్రోటీన్ అవశ్యకత ఎక్కువమంది వినియోగదారులకు అందుబాటులో ఉంచే లక్ష్యాన్ని కలిగి ఉందని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ ఆపరేటింగ్ ఆఫీసర్ అను రుస్తగి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శక్తి, ఉత్సాహం, పూర్తి సంక్షేమాన్ని మద్దతు చేయడంలో ప్రోటీన్ బాధ్యతతో పాటు చైతన్యం పెరుగుతుండటంతో, తమ రోజూవారీ ప్రోటీన్ అవసరాలను నెరవేర్చడానికి భారత దేశపు వినియోగదారులు వివిధ మూలాధారాలను చురుకుగా కోరుకుంటున్నాయని అన్నారు. అయితే, నాణ్యతతో కూడిన ప్రోటీన్ ఆధారాలు వ్యయభరితంగా ఉండటం, సాంస్కృతిక ఆహారపు అలవాట్లు మొదలైన ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఆశీర్వాద్ హై ప్రోటీన్ ఆటా ఇప్పటికే భారతీయుల నిత్య ఆహారంలో భాగంగా ఉన్న 'రోటీల' రూపంలో ప్రోటీన్ అవశ్యకతను చేర్చడానికి, నెరవేర్చడానికి ఒక సరళమైన మార్గం, మార్కెట్ నాయకునిగా, ఆశీర్వాద్ మార్కెట్ కు నిరంతరంగా కొత్త రకాలను ఆవిష్కరిస్తోందని అన్నారు. వినియోగదారుల వెసులుబాటుకు అనుగుణంగా సులభమైన,




హామీతో కూడిన పరిష్కారాలను అందిస్తోందని అన్నారు. ఈ కొత్త ఆఫరింగ్ ను ఎంతో ఆలోచనాత్మకంగా ఎంపిక చేసిన గోధుమ, 10 శాతం సోయా(పూర్తి ప్రోటీన్ కు మూలాధారం), శెనగలు, ఓట్స్ మిశ్రమంతో రూపొందించ బడిందన్నారు.

# మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం

**-ర్యాలీని శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి**
**-బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో గురువారం బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న జరిగే మిలాద్ ఉన్ నబి ర్యాలీని శాంతియుతంగా జరుపుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ మల్లేష్, జగద్గిరిగుట్ట డిఐ నరేందర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలోకి వరద నీరు,

**-నూతన కల్వర్ట్ కట్టాలని ప్రజల అబిప్రాయం.**

**ధారూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** మండల పరిదిలోని నాగసముందర్ గ్రామంలో గురువారం కురిసిన భారీ వర్షానికి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిసర ప్రాంతంలోకి భారీ వరద నీరు చేరింది,హాస్పిటల్ ముందు ఉన్న కల్వర్ట్ భారి వర్షానికి పొంగి పొర్లాడంతో వరద నీరు హాస్పిటల్ లోకి వెళ్ళింది. దీంతో ప్రజలు హాస్పిటల్ కు వెళ్లడానికి నాన్న ఇబ్బందులు పడ్డారు. సంభందిత అధికారులు స్పందించి వెంటనే నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

**-జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరించిన ప్రిన్సిపల్ కాంచనలత**

**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** చెవుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 10 11 వ తేదీలలో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ సదస్సులో భారతదేశ సుస్థిర అభివృద్ధి లక్ష్యం, శాంతి న్యాయం మరియు సమగ్ర సమజాల బలోపేతం అనే అంశంపై జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఎస్ జి డి 16 లో పేర్కొన్న శాంతి న్యాయం సమగ్రత వంటి విలువలు దేశ అభివృద్ధి మరియు సమాజ సమతుల్యానికి అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. అనంతరం జాతీయ సదస్సు బ్రోచర్ ను ప్రిన్సిపల్ అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. రాబోయే జాతీయ సదస్సు విద్యార్థులు అధ్యాపకులు పరిశోధకులకు చర్చ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ అధ్యాపక వర్గం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఈటెల రాజేందర్ కు వినతి



**శామీర్ పేట్, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి)** మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ శామీర్ పేట రాజీవ్ రహదారిపై అతివేగంతో వస్తున్న వాహనాల వల్ల ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని శామీర్ పేట బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ ఏసీపీతో ఫోన్లో మాట్లాడి శామీర్ పేట వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ఎంపీ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని బిజెపి నాయకులు తెలిపారు. అనంతరం తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం. ఎన్. ఆర్. జ్యోతి ని కలిసి రాజీవ్ రహదారిపై ప్రమాదాలు జరగకుండా రేడియల్ స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కలిసిన వారిలో బిజెపి నాయకులు శివ, పవన్ గౌడ్, విష్ణు, శ్రీకాంత్, కిరణ్ లు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం...



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** అల్వాల్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికైన ప్రభుత్వ,ప్రైవేటు ఉపాధ్యాయులకు గురువారం పురస్కారాలు అందజేశారు. ఓల్డ్ అల్వాల్ లోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ మురళీకృష్ణ పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. పురస్కారం అందుకున్న వారిలో ప్రైవేటు ఉపా ధ్యాయులు ఉపేందర్ కుమార్,అచంట విజయశ్రీ,రాఘవాచార్యులు,ప్రతిమసింగ్,షామిన సుల్తాన, సుజాత, అరుణ,పద్మ,మేరి సలూజ,ఆర్ఎస్ నీత,జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# డిజెఎఫ్ 10వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి..

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** ఈనెల 19న రవీంద్ర భారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. గురువారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ నివాసంలో మహాసభల పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు రాములు,ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్,కార్యవర్గ సభ్యులు యాదగిరి,రఘురాజు,శ్రీకాంత్,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మన హక్కుల జెండై తండా గుండై... ఉద్యమిద్దాం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 11** : బంజారా బిడ్డల న్యాయం కోసం రగిలిన గళమే బంజారా విప్లవం అణగారిన బిడ్డల కంటతడి తుడిచిన మన ముందు తరాల వారి త్యాగపూరిత దీక్షే ఈ యువకులకు ప్రేరణ బంజారా తండాలో మొలిచిన ప్రతి విత్తనం ఒక పోరాటమే తెలంగాణ వీధుల్లో మారుమ్రోగిన ప్రతి నినాదం మన జాతీ అమరవీరుల ఉద్యమ నాదం తెలంగాణా బంజారా రిజర్వేషన్ రక్షణకై యుద్ధభూమిలో రణభేరి మోగిస్తూ-మన హక్కుల జెండై తండా గుండై నిలుద్దాం మన హక్కులను కాపాడుకుందాం. తెలంగాణా బంజారా రిజర్వేషన్ సాధనకై 76లొ రగిలిన పోరాట చరిత్ర వింటే రోమాలు నిక్కబొడుస్తాయి నేడు తెలంగాణా బంజారా బిడ్డల ఉద్యమ పోరు కేక వినిపిస్తే అగ్రరాజ్యం తలదించుకుంటుంది. మన ఆత్మగౌరవంకై జరిగే ఈ పోరాటం బంజారా జాతికి గర్వకారణం మనల్ని అణిచివేయాలని అగ్రవర్ణాలు ఇందిరమ్మ ఇచ్చిన రిజర్వేషన్ వరమే మన బంజారాజాతికి బలం నాడు ఆత్మగౌరవంతో రగిలించిన సమరమే మనకు స్ఫూర్తి ప్రేరణం బంజారా భాష సంస్కృతి సంప్రదాయాల స్వరం ఈ జాతినీ నిలబెట్టిన అస్తిత్వ వరం నలు దిక్కులకు వినిపించేలా మన హక్కులకై నిరంతరం సేవాలాల్ మహారాజ్,లక్కీషా బంజారా,తాను నాయక్, జంగి బంగి,పూలి భాయి స్ఫూర్తితో పోరాడుదాం మన ఆత్మగౌరవం కోసం నిప్పుకణికల రగులుదాం బంజారా జాతికి న్యాయం జరిగేంతవరకు అలుపెరుగని వీరులై ముందుందాం !! జై సేవాలాల్ ! జై లక్కీషా.!జై బంజారా.

## కోట్ పల్లి అలుగు ను సందర్శించిన జిల్లా ఎస్పీ కే, నారాయణరెడ్డి,



**ధారూర్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** గురువారం నాడు ఏకధాటిగా మూడు గంటలకు కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. కోట్ పల్లి ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండడంతో కోట్ పల్లి మండలం,బంట్వారం మండలంలో కురిసిన భారీ వర్షానికి అలుగు ఉధృత్వంగా ప్రవహించడంతో ధారూర్ నాగసముందర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వికారాబాద్ జిల్లా ఎస్పీ కే, నారాయణరెడ్డి,అలుగును సందర్శించి పలు సూచనలు సలహాలు చేశారు. ఎస్పీ వెంబడి వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ధారూర్ సిఐ, రఘు రాములు,ధారూర్ ఎస్ఐ,రాఘవేందర్,ఎస్ఐ 2 గోపాల్,పోలీస్ సిబ్బంది ఉన్నారు,

## చంద్రవంచ దాడి ఘటనలో పోలీసుల సీరియస్

### -33 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు
### -వివరాలు వెల్లడించిన సిఐ వై నగేష్




**తాండూర్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ చంద్రవంచ గ్రామములో జరిగిన ఇరువర్గాల దాడి ఘటనలో 33 మందిపై కేసు నమోదు చేసినట్లు తాండూర్ రూరల్ సీఐ వై నాగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన రెండు రోజుల క్రితం జరిగింది. ఇట్టి విషయంపై సీరియస్ గా తీసుకున్న పోలీసులు రెండు వర్గాలను గుర్తించి ఒక వర్గానికి చెందిన 15 మందిపై కేసు నమోదు చేయగా మరో వర్గంగా గుర్తించిన పోలీసులు 18 మందిపై కేసు నమోదు చేసి మొత్తం 33 మందిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన్నట్లు వెల్లడించారు. ఇట్టి కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారు.

# సంగెం కలాన్ వాగులో ఓ వ్యక్తి గల్లంతు

**-బొక్తంపల్లి మొగులప్పగా గుర్తించిన స్థానికులు**
**-ఘటన స్థలాన్ని పరిశీలించిన కరణ్ కోట్ పోలీసులు**
**-ఆందోళనలో కుటుంబ సభ్యులు బంధువులు**
**-ప్రత్యేక బలగాలతో గాలింపు చర్యలు చేపట్టాం**
**-రూరల్ సీఐ వై నగేష్**



**తాండూర్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి:-** సంగెం కలాన్ ఊరి చివరలో ఉన్న దిడ్డి వాగులో ఓ వ్యక్తి గల్లంతై న ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు కరన్ కోట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగం కళ్యాణ్ గ్రామానికి చెందిన బొక్తంపల్లి మొగులప్ప గ్రామ శివారులోని దిడ్డివాగు అవతల భాగంలోని చెట్టినాడు సిమెంట్ కర్మాగారం వద్ద పారవేసిన ప్లాస్టిక్ కవర్లను తీసుకు రావడం కోసం వెళ్లిన మొగులప్ప తిరుగు ప్రయాణంలో వాగు దాటుతుండగా నీటి ఉధృతిలో కొట్టుకుపోయినట్లు స్థానికులు గుర్తించారు. ఇట్టి విషయాన్ని కరణ్ కోట్ పోలీసులతో పాటు కుటుంబ సభ్యులకు తెలపడంతో వాగులో గల్లంతయిన వ్యక్తి ఆచూకీ కోసం చుట్టుపక్కల చూసిన ఫలితం లేదంటూ స్థానికులు చెప్పారు. వివరాల్లోకి వెళితే రెండేళ్ల క్రితం అదే కుటుంబానికి చెందిన బొక్తంపల్లి పెంటప్ప గ్రామ ప్రారంభంలో ఉన్న బండలవాగులో దాటుతూ గల్లంతయ్యాడు. ఒకరు గ్రామ ప్రారంభంలో గల్లంతయివ్వగా మరొకరు గ్రామ శివారులో ని వాగులో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వాగులు వేరైనా గల్లంతయింది ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో మరోసారి పెంటప్ప గల్లంతైన విషయంపై స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

**గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం చర్యలు చేపట్టాం**
**-రూరల్ సీఐ వై నాగేష్**

తాండూర్ మండలం సంగెం కలాన్ గ్రామ శివారులోని దిడ్డి వాగులో గల్లంతైన బొక్తంపల్లి మొగులప్ప ఆచూకీ కోసం ప్రత్యేకంగా ఎన్ డి ఆర్ ఎఫ్ బలగాలను ఏర్పాటు చేసి కర్ణాటక పోలీసు సహకారంతో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడతామని చెప్పారు. ప్రస్తుతం వాగు ఉధృతంగా ప్రవహించడంతోపాటు గ్రామానికి ప్రారంభంలోనే ఓ వాగు ఉధృతంగా ప్రవహించడం అటుగా వెళ్లడం కూడా ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. సమీప గ్రామాలకు సమాచారం అందించామని సిఐ వెల్లడించారు.

# ఫాస్ట్ ఫుడ్ హొటల్ యజమాని అంజిలయ్య మృతి,

**- దాడి గాయాలకు తట్టుకోలేక చికిత్స పొందుతూ మృతి, చెందిన అంజిలయ్య,**
**- బాధిత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఆర్థిక సాయం అందజేయాలి,**
**- అంజిలయ్య చావుకు కారణమైన రస్న గ్రామ గంజాయి బ్యాచ్ ని కఠినంగా శిక్షించాలి,**
**- నా భర్త చనిపోయాడు మాకు దిక్కెవరు అంజిలయ్య కుటుంబ సభ్యుల ఆవేదన,**





**ధారూర్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** నెల రోజుల క్రితం నాగారం గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ హొటల్ యజమాని అంజిలయ్య పై రాస్నం గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేశారు. మండలం పరిధిలోని నాగారం గ్రామంలోగత 13:08:25 న సుమారు సాయంత్రం 4 గంటల సమయంలో హొటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని హొటల్ యజమాని అంజిలయ్య పై భార్య భారతమ్మ పై గ్రామస్తుల పై మారణాయుధాలతో దాడిచేసి పంపేందుకు ప్రయత్నించిన రాస్నం గంజాయి నిందితులపై హత్యాయత్నం కేసులు పెట్టి అరెస్టులు చెయ్యాలని సిపిఎం రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నాగారం గ్రామంలో హొటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మ దాడి అనంతరం నెల రోజుల తర్వాత గాయాలకు తట్టుకోలేక హొటల్ యజమాని అంజలయ్య మృతి చెందాడని కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని మృతికి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్,మహిపాల్ డిమాండ్ చేశారు.

# యూరియా కోసం రైతుల గోస,

### - వర్షం సైతం లెక్క చేయని రైతులు,
### - బస్తా యూరియా కోసం ఎదురుచూపులు,



**ధారూర్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)** ఒక్క బస్తా యూరియా కోసం అన్న దాతలకు ఎదురుచూపులు తగ్గడం లేదు. యూరియా కోసం సొసైటీల వద్ద రైతు వేదిక ల వద్ద రైతులు క్యులో నిలబడి యూరియా కోసం పడిగాపులు పడుతున్నారు. మండల కేంద్రంలో రైతు వేదిక సహకార సంఘం ఎదుట రైతులు యూరియా కోసం బారులు తీరారు. మండల కేంద్రంలో కేవలం 225 బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మండల పరిధిలోని నాగసముందర్ రైతు వేదిక లో 225 యూరియా బస్తాలు ఉన్నాయి. మండల కేంద్రంలో పంపిణి 1 బస్తా చొప్పున యూరియా పంపిణీ చేసినా అందరికీ సరిపోదని రైతులు తెలిపారు. నాగసముందర్ గ్రామంలో ఉన్న యూరియా పంపిణి చేయడానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది కోట్ పల్లి అలుగు ఉధృత్వంగా ప్రవహించడంతో రాలేకపోయారు. దీంతో రైతులు నిరాశతో వెన్ను తిరిగారు.

## వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

### - ఎన్కతల గ్రామంలో విషాదం.
### - మోమిన్ పేట్ పోలిస్టేషన్ పరిధిలో ఘటన.

**మోమిన్ పేట్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** తన వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన మో మిన్ పేట్ మండల పరిధిలో ని ఎన్కతల గ్రామంలో చోటు చేసుకుంది ఎస్ ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్కతల గ్రామానికి చెందిన మ్యా తరి రాములు 58 సం,, 10.09.2025 నాడు తన కౌలు పొలం లో రోజంతా పొలం పనులు ముగించుకొని స్నానం చేసేందుకు తన బావిలోకి దిగి ఈత కొడుతూ ఆకస్మికంగా నీటమునిగి మృతిచెందాడు ఘటన జరిగిన సమయం లో వారి కుటుంబ సభ్యులు కూడా పొలం పనిలో ఉన్నారు , తరువాతి రోజు 11.09. 2025 నాడు స్థానికుల సహాయం తో మృతదేహాన్ని బయటకు తీశారు. అతని భార్య యశోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ అరవింద్ తెలిపారు.

